భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# ఈ రాశులకు గుడ్‌న్యూస్.. మరికొందరు జాగ్రత్త!




భారత్ సమాచార్, డిజిటల్: నేటి రాశిఫలాలు

## మేషం

మాతృ సంబంధిత ఆరోగ్య విషయాలు ఆందోళన కలిగించవచ్చు. రావాల్సిన డబ్బు చేతికి అందడంలో కొంత ఆలస్యం ఎదురవుతుంది. కొత్త వాహనం కొనుగోలు చేయాలనే ప్రయత్నాలను వాయిదా వేసే పరిస్థితులు రావచ్చు. వ్యాపార విస్తరణకు సంబంధించి కొన్ని అడ్డంకులు ఎదురవుతాయి. ఉద్యోగులు అధికారులతో జరిపే చర్చల్లో ఆశించిన ఫలితాలు వెంటనే లభించకపోవచ్చు.

## వృషభం

చేపట్టిన పనులు కొంత ఆలస్యమైనా చివరికి పూర్తి చేస్తారు. కొత్త కార్యక్రమాలను ప్రారంభించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం మంచిది. ఆర్థిక వ్యవహారాల్లో ఆశించిన ఫలితాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాల్లో సోదరుల నుంచి సహాయ సహకారాలు అందుతాయి.

## మిథునం

వ్యాపారాలు సాధారణంగా సాగుతాయి. ఇంట్లో కొందరు మాట్లాడే మాటలు మానసిక అసౌకర్యానికి కారణమవుతాయి. అనుకున్న ప్రయాణాలు వాయిదా పడవచ్చు. ఉద్యోగులు, వృత్తి నిపుణులపై అదనపు పనిభారం పెరుగుతుంది. ఇంటి నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతాయి. బంధుమిత్రులతో చిన్నపాటి అభిప్రాయ భేదాలు వచ్చే అవకాశం ఉంది.

## కర్కాటకం

దూర ప్రయాణాలు లాభదాయకంగా సాగుతాయి. చేపట్టిన పనుల్లో పడిన కష్టానికి తగిన ఫలితాలు అందుకుంటారు. వ్యాపారాల్లో ఆశించిన పురోగతి కనిపిస్తుంది. ఉద్యోగులకు అధికారుల నుంచి సహకారం లభిస్తుంది. నిరుద్యోగులకు కొత్త ఉద్యోగ అవకాశాలు వచ్చే సూచనలు ఉన్నాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

## సింహం

ఉద్యోగంలో అదనపు పని ఒత్తిడి కారణంగా విశ్రాంతి తగ్గుతుంది. ఆదాయానికి మించి ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా సాగుతాయి. ఇతరుల వ్యక్తిగత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఉండటం మంచిది. ఆరోగ్యానికి సంబంధించి వైద్యుల సలహా తీసుకోవాల్సిన పరిస్థితులు రావచ్చు.

## కన్య

కుటుంబ సభ్యులతో కలిసి శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన ప్రయత్నాల్లో వేగం పెరుగుతుంది. ఉద్యోగంలో అనుకూల వాతావరణం ఉంటుంది. పదోన్నతులకు సంబంధించిన శుభపరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇంట్లో పిల్లల వివాహ విషయంపై చర్చలు జరుగుతాయి. కొన్ని రంగాల వారికి అనుకూల ఫలితాలు లభిస్తాయి.

## తుల

నిరుద్యోగులకు కొంత ప్రయత్నం తర్వాత కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వృత్తి, ఉద్యోగాల్లో ఓర్పుతో వ్యవహరించడం అవసరం. ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా ఉంటాయి. వ్యాపార విస్తరణకు చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతాయి. ఇతరుల పట్ల మీ అభిప్రాయాలను మార్చుకోవాల్సిన పరిస్థితులు ఎదురుకావచ్చు.

## వృశ్చికం

కుటుంబ సభ్యుల మధ్య అవగాహన లోపం కారణంగా మనస్పర్థలు ఏర్పడవచ్చు. నిరుద్యోగుల ప్రయత్నాల్లో కొంత జాప్యం ఎదురవుతుంది. చిన్ననాటి మిత్రులతో ముఖ్యమైన విషయాలపై చర్చిస్తారు. చేపట్టిన పనుల్లో కొన్ని ఆటంకాలు ఎదురవుతాయి. వృత్తి, వ్యాపారాల్లో స్వల్ప లాభాలు పొందుతారు.

## ధనుస్సు

ఉద్యోగంలో సహోద్యోగులతో వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ప్రయాణాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలి. బంధువులతో స్థిరాస్తి సంబంధిత వివాదాలు తలెత్తవచ్చు. పిల్లల చదువులకు సంబంధించిన విషయాలు కొంత నిరుత్సాహం కలిగించవచ్చు. దైవ సేవా కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది.

## మకరం

భూముల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలు ఆశించిన విధంగా సాగకపోవచ్చు. జీవిత భాగస్వామి ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ఒక వ్యవహారంలో సోదరులతో విభేదాలు వచ్చే అవకాశం ఉంది. ఉద్యోగంలో ఇతరుల నుంచి విమర్శలు ఎదురవవచ్చు. అనవసర ఖర్చులను నియంత్రించుకోవాలి. చేపట్టిన పనులు పూర్తయ్యేందుకు కొంత సమయం పట్టవచ్చు.

## కుంభం

సమాజంలో మీకు ఆదరణ పెరుగుతుంది. వృత్తి, ఉద్యోగాల్లో అధికారులతో సఖ్యతగా వ్యవహరించి పనులను పూర్తి చేస్తారు. నిరుద్యోగులు ఉద్యోగ ప్రయత్నాలను వేగవంతం చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. ఇతరుల సహాయ సహకారాలతో కొన్ని ముఖ్యమైన పనులను విజయవంతంగా పూర్తి చేస్తారు.

## మీనం

భూములకు సంబంధించిన వ్యవహారాల్లో వివాదాలు చికాకు కలిగించవచ్చు. పిల్లలతో కొన్ని విషయాల్లో అభిప్రాయ భేదాలు ఏర్పడతాయి. వృత్తి, ఉద్యోగాల్లో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. దైవ సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తారు. ఆర్థిక లావాదేవీలు సాధారణంగా సాగుతాయి. వ్యాపార భాగస్వాముల నుంచి ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

గమనిక: ఇవి సంప్రదాయ జ్యోతిష్య అంచనాలు మాత్రమే. వీటిని నిర్ధారిత భవిష్యవాణిగా పరిగణించకండి.